



19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 31 మే 2025 పేజీలు : 8


### రాష్ట్ర అవతరణ దినోత్సవ

## వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**◆జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 30 :** జిల్లాలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు,సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్‌శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల దయాస్,సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ &బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వానపత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. జగిత్యాల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ భీమ్ రావు, వివిధ జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 30 :**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండల కేంద్రంలోని,చర్లపల్లి, కందెన కుంట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ఉండకుండా ధాన్యం కొనుగోలను వేగవంతంగా స్పీడ్ ఆఫ్ చేయాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం సెంటర్లలో ఉన్నటువంటి ఇన్చార్జిలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని వెంట వెంటనే ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలించాలి అన్లోడ్ వెంటనే చేయించాలి మరియు వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చెయ్యాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు. అధికారులు అలసత్వం వహించి నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో మాట్లాడి వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనేత్వరగా మిల్లర్లకు పంపిస్తామని రైతులు ఎలాంటి ఇబ్బందులు వద్దని అన్ని ఏర్పాట్లు లారీ లోడింగ్ అయిన వెంటనే పిల్లలకు పంపుతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సూదన్, తహసిల్దార్ సుజాత, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాహుల్, శ్రీనివాస్, సోసైటీ సిబ్బంది రాజు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను

## ఘనంగా ప్రారంభించిన “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 30 :** ఐటీ, శాసనసభ వ్యవహారాలు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాత్ర విశిష్టమైనదని మరియు యువత ఆదర్శనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ %ం% వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు “అల్ఫోర్స్” డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకొని ఎంతో మందికి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలుపుతూ వారి తండ్రి స్వర్గీయ శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో ఎన్నో సంచలనాలు సృష్టిస్తూ,రాణిస్తూ & అభివృద్ధి పదాన పయనింపచేస్తూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వారు కొనియాడారు. రాష్ట్ర రాజకీయాలకు ఒక ఐకాన్ శ్రీధర్ బాబు అని చెప్పారు. వారి జన్మ దినోత్సవం సందర్భంగా శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా శుభ పరిణామం అని తెలుపుతూ ప్రతి 2లో

## ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలి

**◆జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 30 :** ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో 2డి –ఎకో పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టామని, వీటిని మరింత విస్తృతంగా వినియోగించాలని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ లో అన్ని రకాల పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని,శాంపిల్స్ సేకరణ, రిపోర్ట్ వేగంగా అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యుల, టెక్నిషియన్స్



తాత్కాలిక ప్రాతిపదికన ఎక్కువ వేతనం అందించి నియమించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఇతర ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న స్టాఫ్ అవసరం మేరకు డిప్యూటేషన్ చేయాలని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ సమీక్షించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ నిబంధనల ప్రకారం రెగ్యులర్‌గా జరగాలని 2లో

## వ్యవసాయ బావిలో పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 30 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండల కేంద్రంలోని సానిగారపు రమేష్ వ్యవసాయ పనుల్లో భాగంగా భూమి చదును చేస్తున్న క్రమంలో రివర్స్ వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ట్రాక్టర్ డ్రైవర్ మాట్ల చిన్నపెద్దులు మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చేరుకొని భార్య సత్తమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిపల్లి చెందిన ముదిరాజ్‌సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖనిలోని అమ్మా పరివార్ ద్వారా బీదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెల్లి శేఖర్ మాట్లాడుతూ అనాధలకు బీదలకు అన్నదానం చేయడం మహా పుణ్యం అని పేర్కొన్నారు. తినే అన్నాన్ని వృధా చేయకుండా మిగిలిన దాన్ని బీదలకు అనాధలకు పంపిణీ చేయాలని కోరారు. అలాగే పుట్టినరోజు లా సందర్భంగా తమ బంధువులకే కాకుండా బీదలకు సైతం అన్నదానం చేసి ఆదుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి...**అన్నారు.సదెరం క్యాంపు పెండింగ్ ఉంచకుండా ఎప్పటి కప్పుడు క్యాంపులు నిర్వసించి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు జారీ చేయాలని అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో మోకాల ఆపరేషన్ విజయవంతంగా జరుగుతున్నాయని, అదే విధంగా సిరిసిల్ల ఆసుపత్రిలో కూడా ఇటువంటి ఆపరేషన్ జరగాలని అన్నారు.క్యాన్సర్ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి పరీక్షల నిర్వహణ చర్యలు తీసుకోవాలని అన్నారు. టి.బి వ్యాధి గ్రస్తులకు అవసరమైన చికిత్స పక్కాగా అందాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మీనారాయణ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఉత్సాహంగా జీవించాలని పిలుపునిచ్చారు.విజేతలకు జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే ప్రత్యేక వేడుకలలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గుంటపల్లి స్వామి గారు, ప్రధాన కార్యదర్శి, ప్రతినిధులు రమేష్, ముస్తఫా, నరేష్, బాబు శంకర్, మధుకర్, గంగరాజు, శివప్రసాద్, లక్ష్మణరావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వివక్ష సరికాదు

**-జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదు**
**-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 30 :** మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టు అనడానికి ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ప్రభుత్వం గుర్తించిన మీడియా సంస్థలు, జర్నలిస్టు యూనియన్లు ఇచ్చే గుర్తింపు కార్డుతో జర్నలిస్టుగా పరిగణించాలని ఆయన సూచించారు. శుక్రవారం జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ జిల్లా సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడిటేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, తోటి జర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కోసం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాపితంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులందరికి గుర్తింపు కార్డులిస్తామని,ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏ.కిషన్ రెడ్డి, అధ్యక్షుడు ఎన్. జైపాల్, వేములవాడ అధ్యక్షుడు కరుణాకర్,జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాగం రమేష్, ఆముద లింగారెడ్డి, ఆర్.శ్రీనివాస్, నాయకులు కృష్ణ కుమార్, శ్రీనివాస రావు, చింత గంగాధర్, మహేష్, రోజా, జీవన్, కిషన్ రావు, రాజలింగం, మహేంద్ర నాథ్, కాంతారావు, మాణిక్యం గంగాధర్, మోహన్ రావు, సత్యనారాయణ, రామకృష్ణ, రమేష్, వేణు, నరేందర్ రావు, రవి, శ్రీనివాస్, అజయ్, రమేష్, రాజేందర్, సంతోష్, పాల్గొన్నారు.

# హజ్ కమిటీ ఆధ్వర్యంలో సివిల్స్‌కు ఉచిత శిక్షణ

**-ఖాజీ మొహమ్మద్ ఇస్మాయిల్ నిజామి**
**-ఉపాధ్యక్షుడు - జమాత్ ఏ ఇస్లామీ హింద్- టెమ్రీస్ కౌన్సిలర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 30 :**

2026లో జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులకు ముంబైలోని హజ్ కమిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న "హజ్ హౌస్ రెసిడెన్షియల్ కోచింగ్ ఇన్స్టిట్యూట్" వారు అందిస్తున్న ఉచిత శిక్షణను పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ యొక్క ఉచిత శిక్షణ పొందేందుకు గాను సదరు సంస్థ వారు జులై 13 న హైదరాబాద్ లోఅర్హత పరీక్ష నిర్వహించబడుతుందని, అర్హత పరీక్షలో మెరిట్ సాధించిన వారికి ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణతో భోజన, వసతి సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను జూన్ 21 లోపు www.haj-committee.gov.in 3100 రుసుము చెల్లించి ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ముస్లింలు, ఎస్సీ, ఎస్టీ, మరియు ఓబీసీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785 అనే నంబర్ కు సంప్రదించాలని అన్నారు.

## ఆలయంలో మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 30 :**

రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామ పంచాయితీ పరిధి లో ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి రథసారథి శ్రీధర్ బాబు పుట్టిన దినొత్సవం సందర్భంగా ఆలయంలో మొక్కలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56వ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో భాగంగా 108 రకాల మొక్కలు నాటడం జరిగింది ఆదెవిధంగా ఐఎన్ టియుసి కార్యాల యంలో బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం,కెక్ రక్త దానం నిర్వ హించారు.ఆర్జి 3 జియం కార్యాలయం లో మంత్రి శ్రీధర్ బాబు పుట్టిన శు క్రవారం సందర్భంగా ఘనంగా ఈ కార్యక్రమంలో నాయకులు తోటి చంద్రయ్య , శ్రీనివాస్ , గణపతి, మహేష్, రవింధర్ రెడ్డి, చింధం మహేశ్, కాంగ్రెస్ పార్టీ అని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదోళ్లకు పెద్దన్నల ఆదుకుంటున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** పాలకుర్తి మండలం భామల నాయక్ తండాలో బాదావత్ దేవి కీర్తిశేషులు దేవ్ సింగ్ పుత్రిక అంజలి - కళ్యాణ్ కుమార్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి 10,000/- రూపాయలఆర్థిక సహాయం చేయడం జరిగింది. లిగడిచిన ఏడు సంవత్సరాల ఆరు నెలల కాలంలో 74 వ పెళ్ళికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఇలా గ్రామంలో జరిగే ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేస్తున్నందుకు పేద కుటుంబాల ఆడపిల్ల తల్లిదండ్రులు తమ కుటుంబంలో జరిగే ఆడపిల్లలకు ఆర్థిక సహాయం చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ దంపతులు లక్ష్మి రాజు నాయక్ పెళ్లి కుమార్తె తల్లి దేవి,మాజీ వార్డ్ సభ్యుడు జైపాల్, రవి, సూర్య, చందర్, సరిత,శ్రీరామ్ గోదాని,తదితరులు పాల్గొనడం జరిగింది.

# గోల్ హనుమాన్ వద్ద హరికథ కాలక్షేపం

**-లలిత కళా సమితి ఆధ్వర్యంలో కళాజాతర**
**-అధ్యక్షులు సినీ నటులు గోధుర్ మురళీ**






**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మే 30 :** లలితకళాసమితి మెట్ పల్లి 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో తేదీ: 31-05-2025 శనివారం రోజున సాయంత్రం 07:30 గంటలకు లలితకళాసమితి ఆధ్వర్యంలో గోల్ హనుమాన్ దేవాలయ కమిటి, సుభాష్ యూత్ మరియు అక్కడి మిత్రబృందం, కళాభిమానుల సహకారంతో గౌరవ. శ్రీ. శ్రీరామ్ భట్టర్ హైదరాబాద్ గారిచే హరికథా కాలక్షేపం (అన్నమయ్య జన్మవృత్తాంతం) కార్యక్రమం నిర్వహించబడును అని సంస్థ అధ్యక్షులు గోధుర్ మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెట్ పల్లి కళాకారుల వేదిక లలిత కళా సమితి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 ఉగాది నుండి 2026 ఉగాది వరకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో, వివిధ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహి స్తున్నామని అన్నారు.ఇందులో భాగం గానే ఈ నెల 31 న గోల్ హనుమాన్ దేవాలయం వద్ద అన్నమయ్య జన్మదిన వృత్తంతం పై హరికథ ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**-నూతన మహిళ సమాఖ్య ఏర్పాటు**
**-కేక్ కట్ చేసిన షాకీర్ సిద్ధికి**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 30 :**

ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా 25 మహిళా సంఘాలతో కలిపి శ్రీధర్ బాబు మహిళా సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను షాకీర్ సిద్ధికి కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పట్టణంలో అభివృద్ధి జరుగుతుందని. పట్టణంలోని 12 వ వార్డులో కోటి 50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, కోటి యాభై లక్షలతో మురుగు కాలువల నిర్మాణం, మరో కోటి 50 లక్షలతో అర్బన్ కాలనీలో అమృత్ టు స్కీం ద్వారా ఇంటింటికి తాగునీటి పైపులైను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గతంలో సోనియా గాంధీ, ఇందిరాగాంధీ పేరుతో సమైక్య సంఘాలను ఏర్పాటు చేశామని ఆ సంఘాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని. శ్రీధర్ బాబు పేరు పై ఏర్పడిన సంఘం కూడా అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శ్రీధర్ బాబుకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు కవిత, ఆర్పీ రమ్య, సోనియా గాంధీ సమాఖ్య అధ్యక్షురాలు పిట్ల లావణ్య, ఉపాధ్యక్షురాలు దారంగుల లక్ష్మి, కార్యదర్శి మాగిని స్వప్న, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అరిసెల మాధవి, హసీనా, నాగమ్మ, ధరంగుల పోసాని, ఎండి జాకీర్, సాహెూ శ్రీను, సోహెల్, అలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు వచ్చేశాయ్....!

**-మండల విద్యా కార్యాలయానికి చేరిన పాఠ్య పుస్తకాలు**
**-జాప్యం లేకుండా పంపిణీకి ప్రణాళిక సిద్ధం**






**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని ప్రభుత్వశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ఉచితపాఠ్య పుస్తకాలు మండల విధ్యశాఖ అదికారి కార్యలయం కు చెరుకున్నాయి. ఇప్పటికే 90 శాతం వరకు పుస్తకాలు చేరుకోగా వాటిని గురువారం నుంచి పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 31 వరకు ఉండగా ఒకటి నుంచి పది వరకూ విద్యార్థులు 2595 మందికి విధ్యర్డులు చదువుతున్నారు. గ్రామలోని పాఠశాలలలో పంపిణీ చేసేందుకు విధ్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.మండల కేంద్రాల నుండి గ్రామలలోని పలు పాఠశాల ఉపాధ్యాయులు పుస్తకాలను తరలించి ఆన్లైన్లోనే పుస్తకాల జాబితా, ఎన్ని వచ్చాయి. ఎన్ని పంపిణీ చేశారనే మొత్తం ఇండెంట్ను నమోదు చేస్తుండ దంతో.. అంతా పారదర్శకంగా జరుగు తోంది.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండీ, కోమటీకోండ పుర్, వర్షకోండ,డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్,ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ప్రాథమిక, పాథమికోన్నత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తురిబాగురుకుల పాఠశాల,మౌదల్ స్కుల్ తెరవడానికి ముందే పుస్తకాలను పాఠశాలలో సిద్దంగా ఉంచి విధ్యర్డులకు అందిచే ఎర్పాట్లను చేస్తున్నరు మెత్తం 15035 పాఠ్యపుస్తకాలకు గాను 13384 ప్రస్తుతం మండల కేంద్ర నికీ వచ్చాయి. సోమవారం నుండి పంపిణీనీ ప్రారం భించారు.విధ్యసవతర్సం ప్రారంభించ డానికీ ముందే అవసరం ఉన్న పాఠ్య పుస్తకాలు తెప్పించెందు ఉన్నతాధి కారులకు సమాచారం అందిచారు.కాగ జున్ 12నుండి పాఠశాల లు పారంభం కానున్నయి.

**విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేస్తాం**

**మండల విద్యాధికారి బండారి మధు**

పాఠశాలల్లోని ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువు కునే విద్యార్థుల సంఖ్య అధారంగా పాఠ్యపుస్తకాలు పంపీణీ చేస్తాం. దాదాపు 90శాతం వరకు మండల కేంద్రం కు వచ్చాయి. పంపిణీ లో తక్కువ ఉన్నవారికీ త్వరలో తెప్పించి అందచేస్తాం.గ్రామలలో ఉపాధ్యాయులు పంపిణీ చేస్తారు.



## మెగా వైద్య శిబిరానికి అనుహ్య స్పందన



**చురకలు విలేఖరి,మెట్ పల్లి, మే 30 :** తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మెట్టుపల్లి పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 200 మందికి ఉచితంగా వైద్యులు డాక్టర్ వెంకట సాయి డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ జనరల్ కంటి వైద్య సేవలు అందించారు వారికి మందులు సుగర్ టెస్టులు కంటి అద్దాలు చుక్కల మందులు టాబ్లెట్లు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హాఫీజ్ ఇల్లందుల రాజు కంబ సురేష్ పొట్ట ప్రేమ్ హాస్పిటల్ డైరెక్టర్ ఆవుట్ల లక్ష్మణ్ సిబ్బంది ప్రశాంత్త , వంశీ సుద్దాల సుజాత, సాగర్ సుమంత్ సోనీ సింధు దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి,కోమటికోండాపుర్ ,వర్షకోండ, డబ్బ,ఎర్రపుర్,అమ్మకపెట్,ఇబ్రహీంపట్నం,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో శుక్రవారం గ్రామపంచాయతి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పరిసారలను పరిశుభ్రంగా ఉంచుకోవలని,ప్రతి శుక్రవారం డ్రై డే పాటీంచాలనీ గ్రామలలో ర్యాలి నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 30 :** వయోవృద్ధులను వేధిస్తే ఆర్డీవో జీవాకర్ రెడ్డి ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ కార్యవర్గ ప్రతినిధులు నూతనంగా కోరుట్ల మండల తహశీల్దార్ గా పదవీభాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను కలిసి సన్మానించారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ చట్టం పుస్తకాలను తహశీల్దార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ సమస్యలను జిల్లా కలెక్టర్,ఆర్డీవో ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,వారి కార్యవర్గమును తహశీల్దార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ఉపాధ్యక్షులు ఎం.డి. సైఫోద్దీన్, సలహాదారు వెంకటేశ్వరరావు,డివిజన్ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వాధీనంలోకి నాల్గవ తరగతి సంఘ కార్యాలయం

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 30 :** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంజిల్లా కార్యాలయాన్ని కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం స్వాధీనంలోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నూతన కార్యవర్గంగా మేము ఎన్నిక య్యామని,నెల రోజులు కావస్తున్నా పాత కార్యవర్గం సంఘ భవనాన్ని స్వాధీనం చేయకపోవడంతో సాధారణ సభ్యులు,




విలేకరుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని, రాష్ట్ర సంఘం ఎ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్, ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మున్సిపల్ పేరున

# సైబర్ నేరగాళ్ల ఫేక్ కాల్‌తో డబ్బులు వసూల్

**-ప్రజలు అలర్ట్‌గా ఉండాలి**
**మున్సిపల్ కమిషనర్**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 30 :** పట్టణ ప్రజలకు తెలియజేయునది మున్సిపల్ కమిషనర్ పేరుతో మీరు లైసెన్స్ ఫీజు మరియు ఇంటి పన్ను బకాయలు కట్టవలసి ఉన్నదని ఫేక్ కాల్ చేస్తూ స్కానర్ పంపించి డబ్బులు వసూలు చేస్తున్నారని నా దృష్టికి వచ్చినది ప్రజలు ఎవ్వరు నమ్మి మోసపోవద్దు మున్సిపల్ సిబ్బంది అలా




కాల్ చేసి స్కానర్ ద్వారా డబ్బులు పంపియండి అని ఎవ్వరూ అడగరు మా సిబ్బంది బకాయిలు ఉన్నచో నేరుగా వచ్చి డబ్బులు తీసుకొని రసీదు ఇస్తారు ప్రజలు ఫేక్ కాల్స్ నమ్మి మోసపోవద్దని తెలిపినారు ఈ ఫోన్ నెంబర్ 8247649631 ద్వారా ఫోన్ వస్తది మీరు ట్రేడ్ లైసెన్స్ డబ్బులు కట్టాలి అని ఫేక్ కాల్ చేసి మీకు నమ్మించి స్కానర్ పంపుతారు స్కానర్ నెంబర్ 8092677746 మున్సిపల్ కమిషనర్ పేరుతో డబ్బులు కట్టమని డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది మున్సిపల్ నుండి స్కానర్ ద్వారా ఎటువంటి లావాదేవీలు జరగవు ప్రజలు నమ్మి మోసపోవద్దని ఎవరికి డబ్బులు చెల్లించవద్దని ఎలాంటి బకాయిలు ఉన్న మా సిబ్బంది మీ దగ్గరకు వచ్చి డబ్బులు తీసుకొని రసీదు ఇస్తారు ప్రజలు ఫేక్ కాల్ నమ్మి మోసపోవద్దని తెలిపినారు.కమిషనర్,మెట్ పల్లి మున్సిపాలిటీ

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలి

**చురకలు విలేకరి, కోరుట్ల మే 30 :** ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు కొక్కుల శాంత పార్టీ శ్రేణులకు ప్రజా సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాలుగవ మహాసభల సందర్భంగా ఆహ్వాన సంఘ సమావేశం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం నేతలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని బ్రిటిష్ వలసవాదుల నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని కీలక భూమిక పోషించిందని పేర్కొన్నారు. ఈ విధానానికి వర్గ దోపిడీకి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. సిపిఐ ఆర్భవించి 100 సంవత్సరాల్లోకి అడుగు పెట్టింది దేశం అంతా 20 24 డిసెంబర్ 26 నుండి 20 25 డిసెంబర్ 26 వరకు సంవత్సరం పాటు ఉత్సవాలు





నిర్వహించుకుంటున్నామన్నారు. దేశంలో రాజాభరణాలు రద్దు భూ సంస్కరణ చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం చట్టం సమాచార హక్కు చట్టం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు తీసుకురావడంలో సిపిఐ పార్లమెంట్లో కీలకపాత్ర పోషించిందన్నారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం నవాబుల పాలనకు సమర గీతం పాడెందుకు దున్నేవానికి భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం పోవాలని, వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సిపిఐ నాయకత్వం వహించిందన్నారు. ఈ మహత్తర పోరాటాల ఫలితంగా 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ని పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ ది అన్నారు ఈ పోరాటంలో 4500 మంది అమర వీరులు ప్రజల కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, తెలంగాణ ఉద్యమంలో కూడా కీలక భూమిక పోషించి రాష్ట్ర ఏర్పాటులో సిపిఐ పాత్ర ఉందన్నారు జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు వెళు _ంది సిపిఐ అన్నారు. ఈ నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా సిపిఐ నాలుగవ మహాసభ జూన్ 13న జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో ర్యాలీ మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభకు కామ్రేడ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనం నేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి హాజరవుతున్నారు. ఈ మహాసభకు వ్యాపార వాణిజ్య వర్గాల వారంతా ఆర్థిక సహాయం సహకారాలు అందించగలరని సిపిఐ జిల్లా పార్టీ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి వెన్న సురేష్, కోశాధికారి ఎండి ముక్రం, మాజీ సిపిఐ జిల్లా కార్యదర్శిఏ ద్దండి భూమయ్య, సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, మేడిపల్లి మండల సిపిఐ కార్యదర్శి మునుగోరి హనుమంతు, ఏఐటీయూసీ జిల్లా నేతలు సుతారి రాములు, మౌలానా, ఎండి ముక్రం, ఇరుగురాల భూమేశ్వర్, వెన్న మహేష్, విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర జిల్లా నేతలు ఎండి అక్రమ్, ఎండి సమీర్, ఎండి ఉస్మాన్, కోరుకంటి శ్రీనివాస్, కోరుట్ల సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధా, తిప్పర్తి రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కవిత



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 30 :** మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ధర్మపురి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకురాలు అల్లం దేవక్క కుమారుడి వివాహం ఇటీవల జరుగగా శుక్రవారం ఆమె ఇంటికి నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రామచందర్ గౌడ్ ఇంటి వద్ద కార్యకర్తలతో పార్టీ విషయాలు మాట్లాడి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 30 :** మెట్ పల్లి టియుడబ్ల్యూజే హెచ్ 143 ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బండారి శివను అతని మిత్ర బృందం శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ అందరి ప్రేమాభిమానాలు పొందుతూ పత్రిక రంగంలో మంచి పేరు తెచ్చుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో చిలమంతుల శివకుమార్ పాంపట్టి అరుణ్, పడిగేల శ్రీను, అనంతుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా
## మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 30 :** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,మార్కట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి గౌడ్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు,యూత్ అధ్యక్షుడు పుదరి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,కుమార స్వామి,కూస లక్ష్మణ్,బిడారి భూమయ్య,గుమ్ముల వెంకటేష్ ,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** మంథని అభివృద్ధి ప్రదాత దుద్దిల్ల శ్రీధర్ బాబు అని సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి, మల్యాల రామచంద్రం గౌడ్ అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో మరియు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి అయిన శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు పోతున్నారని మంత్రి నియోజక వర్గం నుండి ఐదు సార్లు గెలిచిన ఘనత శ్రీధర్‌బాబుకి దక్కిందని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాగా నియోజకవర్గంలో జేఎన్టీయూ కళాశాల ఐదు మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కాటారంలో ఐటిఐ రామగిరి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఎల్లంపల్లి ప్రాజెక్టు, మరియు మారుమూల గ్రామాల్లో సిసి రోడ్లు డబుల్ రోడ్లు శ్రీధర్ బాబు హయాంలో తండ్రికి తగ్గ తనయుడిగా మంథనియోగ వర్గ అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల మోహన్, భూపల్లి రాజయ్య, ఆకుల ఓదెలు, పిల్లి రాజు,సాగి శ్రీధర్ రావు, కుక్క రవి, కోళ్ల నర్సయ్య గౌడ్, కోల నరేందర్, కమ్మ గోని చౌదరిగౌడ్, కోలేటి సురేష్, భద్రపు శంకర్, మథిన్ ఖాన్, చొప్పరి శేఖర్, మట్ట నరసయ్య, లల్లు, కొంతం శ్రీనివాస్, నల్లెల్లి శంకర్ పటేల్, రమేష్ నరేష్ సుమన్ విజయ్ రాజేష్ గడ్డం శ్రీనివాస్ చౌదరిగౌడ్ రాధాకృష్ణ సాగి శ్రీధర్ రావు ఇరుగు రాల శేఖర్ శేఖర్ తిరుపతి గౌడ్ చిగురు రవి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర కమిటీ సభ్యునికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :**

కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి సరస్వతి పుష్కర సభ్యుడు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన భూపల్లి రాజయ్యను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ముక్తేశ్వరం సరస్వతి పుష్కరాలు భాగంగా కమాన్ పూర్ మండలానికి చెందిన బొంపల్లి రాజయ్య కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ గా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు దేవదాయ శాఖ వారు బొంపల్లి రాజయ్యను నియమించారు. కాళేశ్వర దేవస్థానంలో గత 12 రోజులుగా సేవలందించి కమాన్ పూర్ కు రావడం జరిగింది కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, గుండాల మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు,జూలపల్లి మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి తిరుపతి గౌడ్, కమాన్ పూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్క రవి మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లు నల్లెల్లి శంకర్ కాంగ్రెస్ నాయకులు పిల్లి రాజు, చొప్పరి శేఖర్, మతిన్ ఖాన్, గడ్డం శ్రీనివాస్, ముదాం కొమురయ్య, ఆడవాళ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు యువ నాయకులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దుల శీను బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఓసి1 గనిలో శ్రీధర్ బాబు పుట్టినరోజు సంబరాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** సింగరేణి ఆర్జీ3 ఓసి1 ఆపరేషన్స్ సైట్ ఆఫీసులో ఐఎన్టియూసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు56వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు. ఉద్యోగుల సమక్షంలో కేకు కట్ చేసి లాంగ్ లీవ్ శ్రీధర్ బాబు అంటూ శుభాకాంక్షలు తెలుపు కుంటూ, ఉద్యోగులందరికీ లడ్డూలు పంచారు. సింగరేణి క్యాంటీన్ ద్వారా ఉదయము, మధ్యాహ్నము, టీ, టిఫిన్ ఉచితంగా అందజేశారు. రెండవ మూడవ బదిలీ ఉద్యోగులకు ఉచిత టీ పంపిణీ ఏర్పాటు చేశారు. గని మైసమ్మ దేవాలయంలో వారి కుటుంబము బాగుండాలని అర్చన, ప్రత్యేక పూజలు జరిపించారు. ఐఎన్టీయూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ సెక్రటరీ గునిగంటి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుట్టిన రోజు సంబరాల వేడుకలలో నాయకులు మాడుగుల ప్రభాకర్‌రెడ్డి,రామచంద్ర రావు, తోకల ప్రవీణ్ రెడ్డి,గంధం



శ్రీనివాస్,జంజర్ల తిరుపతి,షైక్ జిలానిల తో పాటు గని కార్మిక నాయకులు శ్రీనివాసరెడ్డి, డిటి రావు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సాధారణం



**చురకలు ప్రతినిధి, హనుమకొండ 30 :** ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని అయితే మనం పని చేసిన రోజులలో నిర్వహించిన కార్యక్రమాలు జీవితాంతం గుర్తుంటాయని అంతేకాకుండా సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి మనం పని చేసిన ఉద్యోగ విధానమే మనకు పేరు తీసుకువస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆఫీస్ సబ్బార్డినేట్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎండి సుకూర్ ను కళాశాలలో ప్రిన్సిపల్ ఉద్యోగస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్, బోధ నేతర సిబ్బంది సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్, ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి రోహిత్‌కు స్ఫూర్తి పురస్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవాల సందర్భంగా జూన్ నెల 10వ తేది హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని దేవి రోహిత్ అందుకోనున్నారు. అతి చిన్న వయసులోనే 14 సార్లు రక్త దానం చేసి రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణదాతగా నిలుస్తున్నారు. తనతో పాటు తన స్నేహితులను ప్రోత్సహిస్తూ తన కుటుంబ సభ్యులనుకూడా రక్తదానం చేపిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని క్లబ్ ట్రైనర్ గా. మరియు వివిధ రకాల సమాజ సేవ. ఆధ్యాత్మికత. కార్యక్రమాల్లో . యోగ వాలంటీర్ గా. పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న దేవిరోహిత్ ను వసుంధర విజ్ఞాన వికాస మండలి జ్యూరీ కమిటీ వ్యవస్థాప అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. దేవి రోహిత్ ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలుపుతూ స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 30 :** హైదరాబాద్ నుండి మంచిర్యాలకు వెళుతున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పెద్దపల్లి ప్రగతి నగర్ వద్ద బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాగతం పలికిన వారిలో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, నాయకులు బండారు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 30 :** టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మన అందరి ప్రియతమ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న మాన్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అనంతరం కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచడం జరిగింది అలాగే అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కాంగ్రెస్ కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్,నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,మొగిలిపేట విడిసి మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్,ఎండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేశ్,బైండ్ల శ్రీకాంత్,సల్ల సునీల్, దామ రాజేశ్,మొగిలి రాజేందర్,పిట్టల వెంకటేష్, కుందేల హరీష్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ.. అన్నదానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా వద్ద కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకురి అవినాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా భూషణవేన సురేష్ గౌడ్,బొంకూరి అవినాష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి శ్రీధర్ బాబు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు కీరోల్ పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. రాష్ట్రానికి ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులు రాబట్టడంలో మంత్రిగా శ్రీధర్‌బాబు సక్సెస్ అయ్యారని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,నాయకులు బూతగడ్డ సంపత్,తూముల సుభాష్,పాగాల శ్రీకాంత్,అమ్రేష్,బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్,ముత్యాల నరేష్,నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్ పూదరి మహేందర్, మసూద్, నదీమ్, జయ ప్రకాష్, గుర్రాల రాజు, దేవనంది దేవరాజ్, నక్క సతీష్, సల్మాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై ఉపాధ్యాయులకు అవగాహన

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 30 :** జగిత్యాల జిల్లా అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల రక్షణ. చట్టాలపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు షీటీం, భరోసా టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా భరోసా కేంద్రం. పీటీం సభ్యులు మాట్లాడుతూ మహిళలు అనుభవించే వేధింపులు, హింసకు చట్టపరంగా పరిష్కారాలను వివరించారు. అవసరమైనప్పుడు పోలీసులు సహాయాన్ని తీసుకోవాలని, 8712670783 షీటీం నంబర్కు సంప్రదించాలన్నారు. విద్యార్థులకు మహిళల చట్టాలు, లైగింక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధిక మద్దతుగా ఉండాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష, సపోర్ట్ పర్సన్స్



సుజాత,సౌజన్య, మహిళ కానిస్టేబుళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ప్రారంభోత్సవం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,30 :** కోరుట్ల పట్టణంలోని జగిత్యాల రోడ్ కృష్ణ మందిర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ రఘు, జగిత్యాల జిల్లా జమాతే ఉల్మ అధ్యక్షుడు ముఫ్తి మజర్ ఖస్మిలు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐకన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈఓ అజరోద్దిన్,అక్బర్, అయాన్,అస్లాం,ముక్రం బైగ్, తిప్పిరి గంగాధర్, రియాజ్,అజర్,సుజాయిత్ అలీ,హస్సన్ తదితరులు పాల్గొన్నారు



## సూర సమ్మయ్య ఆధ్వర్యంలో రక్తదానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** పాలకుర్తి మండలం బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కెశోరం కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య అధ్యక్షతన రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు అనంతరం కెకు కట్ చేశారు. ఇందులో దాదాపుగా 44 మంది రక్త దానం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలకు ప్రసవం సమయంలో, తలిసేమియా బాధితులకు మరియు ప్రమాదం జరిగినప్పుడు నిరుపేద కుటుంబాలకు రక్తం లేక వారి ప్రాణాలకు ముప్పు ఉంటుందని అని అన్నారు వీరికి ప్రాణ దాతలుగా అవడానికిఈ కార్యక్రమం చెప్పట్టమని అన్నారు కావున ప్రతి ఒక్కరు మనవతదృక్పథంలో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని కోరారు.ఈ సందర్బంగా రక్తం ఇచ్చిన వారిని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అభినందిచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర రమేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ తలారి శంకర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణపతి లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి అరకల సతీష్, యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ దండుగుల శ్రీకాంత్,మాజీ సర్పంచ్ లాల్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్,కుమార్ గౌడ్, కెశోరామ్ మాజీ ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎరుకల సాగర్ గౌడ్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ షబీర్, మాజీ వార్డ్ సభ్యులు సంపంగి కుమార్, కోమిరే సురేష్,గ్రామ శాఖ భూతగడ్డల రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు రమేష్, బాధవత్ అంజి నాయక్,సందపురి కానుకయ్య, బూర్ల నారాయణ, షఫీ, బాపు, సంపంగి లక్ష్మణ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలన అందరి బాధ్యత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 30 :** అంటరానితన నిర్మూలన అందరి బాధ్యత అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. శుక్రవారం మండలంలోని జూలపల్లి గ్రామంలో పౌర హక్కుల దినం పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వాసంతి మాట్లాడుతూ గ్రామాల్లో కుల వివక్ష చూపెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా దళితులను దేవాలయాల్లోనికి ప్రవేశం కల్పించని యెడల వారిపై ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. దళితులను తమ సోదరులుగా భావించాలని అలాగే వారితో కలిసి మెలిసి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రహీం, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ వంశీ గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ సిబ్బంది శ్రీనివాస్ తణుకు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మొగుళ్ళ మధు యాదవ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 30 :** ఎల్లారెడ్డి పేట మండలం దుమల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మొగుళ్ళ మధు యాదవ్ ఇప్పటికి 21సార్లు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు.దుమాల గ్రామానికి చెందిన కదిరే కనకవ్వకు రక్తం తక్కువ ఉన్నందున అత్యవసర సమయంలో దుమాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మొగుళ్ళ మధు యాదవ్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిబిఎస్ బ్లడ్ బ్యాంకుకు శుక్రవారం వెళ్లి రక్తదానం చేశారు.అదేవిధంగా పాతుపల్లి మనోజ్ కూడా రక్త దానం చేసి పలువురికి ఆదర్శం నిలిచారు.దుమాల గ్రామానికి చెందిన కదిరే కనకవ్వకు రక్తదానం చేసిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మొగుళ్ల మధు యాదవ్, పాతపల్లి మనోజ్‌లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 30 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన చొక్కి సుశీల రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించారు.ఈ విషయం తెలుసుకొని మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నందికిషన్ గ్రామశాఖ అధ్యక్షులు చొక్కి కైలాసం,శ్రీదర్‌లు బాదిత కుటుంబ సభ్యులు ఆమేతో పాటు రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆమే కుమారులు ఆన్వేష్,శివాన్స్ మృతురాలి భర్త మహేందర్‌లను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచజేశారు.

## మహిళ హత్య కేసులో నిందితునికి జీవితఖైదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 30 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెంగళాపూర్ గ్రామ శివారులో మంద స్వప్న అనే మహిళ హత్య కేసులో నిందితుడైన నక్క వంశీకి జీవితఖైదు, రూ.2 వేల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి మల్లికార్జున్, సీఐ లక్ష్మిబాబు, విచారణాధికారులు శ్రీకాంత్, కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక మే 30 :** వీణవంక మండలం చల్లూరు గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లుపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ... చిన్నవయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికై జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రాష్ట్ర మంత్రిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే కార్యక్రమంలో ముందుండి సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ పెద్దలకు నచ్చిన నాయకులు గా ఉన్న శ్రీధర్ బాబు రాబోయే రోజులలో మరిన్ని పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు సేవ చేయాలని వారన్నారు మంత్రిగా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న శ్రీధర్ బాబు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉంచాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్, ఎలె మధుసూదన్, ఐలవేణి సదయ్య,మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, బొంగోని రాజయ్య, బోదాసు కొమురయ్య, తాండ్ర లక్ష్మణ్, సోహెల్, నారాయణదాసు కార్తీక్, గూడెపు సమ్మయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**-చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (చెన్నూరు)మే 30 :** పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం చెన్నూర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.13 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని బస్తీ దవాఖానాను ప్రారంభించుకోవడం జరిగింది.దవాఖానా ఏర్పాటుకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చాలా కృషి ఉందని పేర్కొన్న దవాఖానా సిబ్బంది. బస్తీ దవాఖానాను ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉంది.మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల ని బస్తీ దవాఖానాను ప్రారంభించు కోవడం జరిగింది.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గంలో వైద్యం,అభివృద్ధి పైన దృష్టి సారించాను .దవాఖానాకు వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. రాబోయే ఎండా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని వివేక్ వెంకటస్వామి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**-ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన కార్యక్రమాలు**
**-ఉత్సాహంగా పండుగ వాతావరణంలో జరుపుకున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు**
**-రక్త దానం,అన్న దానం,పండ్ల పంపిణీ, దేవాలయంలో,దర్గాలో,చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు**
**-అన్ని కార్యక్రమాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 30 :** రాష్ట్ర ఐటి,ఇండస్ట్రీస్ మరియు శాసనసభ వ్యవహారాలశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమాలు కొనసాగాయి.శాతవాహన యూనివర్సిటీ ముందు ఉదయం ఆరుగంటలకే వాకర్స్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు.అన్ని కార్యక్రమాలలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నా రు.మాతాశిశు ఆసుపత్రిలో శ్రవణ్ నాయక్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో దన్నాసింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కటింగ్ చేశారు.ఇందిరా చౌక్ వద్ద కొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు.ఖారా?న గడ్డ వృద్ధాశ్రమంలో సుమన్ గ్యాస్ట్రో హాస్పిటల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. సివిల్ ఆసుపత్రిలో కిరణ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.కోర్టు చౌరస్తా వద్ద పోతారం సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.కరీముల్లాషా దర్గాలో ఎండి తాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు క సిఎస్ఐ చర్చిలో కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులంతా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో యువజన కాంగ్రెస్ నాయకులు ఫహాద్,తాళ్లపల్లి శ్రీకాంత్,గుర్రం వాసు ఆధ్వర్యంలో పది మంది యువకులు రక్తదానం చేశారు.నాఖా చౌరస్తాలో సయ్యద్ ఖమ్రోద్దీన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి,సమద్ నవాబ్,చర్ల పద్మ,కర్ర రాజశేఖర్,కాంరెడ్డి రాంరెడ్డి, స్వామిగౌడ్,కాశెట్టి శ్రీనివాస్,పెద్ద సంఖ్యలో అన్ని డివిజన్ల మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, మే 30 :** ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ పురగిరి క్షత్రియ సంక్షేమ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గుమ్మల నరేష్, దేవాలయ కమిటీ సభ్యులుగా నలిమేల రాజేందర్, సంఘ సభ్యులుగా గుమ్మల గంగన్న, రైటర్గా చింత రాజేష్, సహాయకులుగా అంకతి రాజన్నలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## డా. గంగాసాగర్‌కు సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 30 :** మెట్ పల్లి పట్టణ ఐఎంఏ అధ్యక్షుడు డా. గంగాసాగర్ ఇటీవలే ఐఎంఏ రాజ్యాంగ సవరణలు, రాష్ట్ర స్థానిక శాఖల ధృవీకరణ జాతీయ కమిటీ సభ్యులుగా ఎన్నిక కాగా శుక్రవారం ఆయనను మెట్ పల్లి విశ్వహిందూ పరిషత్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి ప్రఖండ కార్యదర్శి మద్ది భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం,నగర అధ్యక్షుడు అరిగేలా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గోపాల్, కార్యదర్శి వేములవాడ రాజ శేఖర్, ముక్క నరేష్ కుమార్, తోపారపు నాగయ్య, గుంటుక గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 30 :** బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ గ్రామ హనుమాన్ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్కుమార్కు ఆహ్వానపత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఏసుగు జోగా రెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్రెడ్డి, నారపాక రమ రమేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మినారాయణ, శ్రీనివాస్ రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 30 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీకి కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బిగించడానికి శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డిఈ రాజి రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సెక్షన్ 3 పరిధిలోని వాణినగర్, బీట్ చౌరస్తా, నటరాజ్ చౌరస్తా, తులసినగర్, గీత విద్యాలయం, ఎల్ఎల్ గార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు, ఈవిషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

పంచాదశ (15వ) వార్షికమహోత్సవ

# వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

**-వేడుకలకు రానున్న హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి**

**-పాల్గొననున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 30 :** కరీంనగర్ పట్టణం చైతన్యపురి లోని మహిమాన్విత మహాదుర్గ, మహాలక్ష్మి,మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం పంచాదశ (15వ) వార్షికోత్సవ వేడుకలకుముస్తాబైంది. 17న శలక్ష్మి గణపతి,మహాదుర్గ, మహా సరస్వతి, మహాలక్ష్మి, నవగ్రహ సహిత అనంత నాగేంద్ర స్వామి వార్ల ప్రతిష్టాపన జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి వారిచే జరగగా,మహాశక్తి దేవాలయం నేడు ఒక పుణ్యక్షేత్రంగా,భక్తుల పాలిట కొంగుబంగారంగా మారింది.ఆలయ నిర్వాహకులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది.దేవాలయంలో జరిగే




ప్రతి వేడుకకు,కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే ఏకైక దివ్య క్షేత్రంగా మహాశక్తి దేవాలయం ప్రసిద్ధికేక్కింది. ప్రధానంగా ముగ్గురమ్మలు కొలువుదీరిన ఇక్కడి దేవాలయం మహిమాన్విత క్షేత్రమైంది. విజయానికి ప్రతిరూపంగా నిలిచే మహాదుర్గా అమ్మవారు, భోగ భాగ్యాలు,సకల సిరిసంపదలు అందించే మహాలక్ష్మి అమ్మవారు, జ్ఞానానికి విద్యకు ప్రధానిగా నిలిచే మహా సరస్వతి అమ్మవారు ఒకే చోట కొలువుదీరిన దివ్య క్షేత్రంగా మహాశక్తి దేవాలయము సమస్త భక్తజనుల నీరాజనాలను అందుకుంటుంది.నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మవార్లు కొంగుబంగారంగా నిలిచారు. మహాశక్తి దేవాలయంలో ఏం మహోత్సవం చేసిన కన్నుల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు.ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. అమ్మవారి దీక్ష స్వీకరణకు,వేలాది భవాని దీక్షాపరులకు మహాశక్తి దేవాలయం సెంటిమెంట్‌గా మారింది.ప్రతి ఏటా దీక్షపరులతో,భక్తజనుల కోలాహలం మధ్య శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అలాగే చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి,చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా ఇక్కడి మహాసరస్వతి అమ్మవారు ప్రసిద్ధి గావించింది.హైందవ పర్వదిన వేడుకలన్నీ మహాశక్తి దేవాలయంలో ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతి ఏటా శ్రీ మహాశక్తి దేవాలయంలో విజయదశమి , శివరాత్రి, వసంత పంచమి,శ్రీరామ నవమి, నాగ పంచమి నాగ చవితి, ఉగాది,దీపావళి,వినాయక నవరాత్రులు, శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల తో పాటు ఇతర పర్వదినాలన్నీ ఎంతో వైభవంగా జరుగుతున్నాయి.అలాగే ప్రతి నెల సంకష్ట హర చతుర్థి, లక్ష్మీ గణపతి హోమం,చండీ హోమ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. అలాగే కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ వ్రతం,శ్రావణమాసంలో ప్రతిశుక్రవారం కుంకుమార్చనలు,ఒడి బియ్యం సమర్పణ,వరలక్ష్మి వ్రతం కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో జూన్ 1వ తేదీ ఆదివారం రోజున మహాశక్తి దేవాలయ పంచాదశ (15వ) వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 30 :** బదిలీపై వెళ్తున్న అధికారికి శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఆర్జీ 3 జియం కార్యాలయంనందు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రామగుండం-3 ఏరియా లోని 132 కె.వి సబ్ స్టేషన్ లో డిజియం గా విధులు నిర్వహిస్తున్న దూప్ సింగ్ మందమర్రి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా రామగుండం -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ,



ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం-3 ఏరియా లోని 132 కె వి సబ్ స్టేషన్ లో డిజియం గా పనిచేస్తూ బదిలీ మందమర్రి వెళ్తున్న దూప్ సింగ్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, మున్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జియం లు యం.రామ్మోహన్, బి.వి. సత్య నారాయణ అధికారులు రాజారెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, పి.డి.సుధాకర్, నాగేశ్వర రావు, సుధాకర్, సునీల్ ప్రసాద్, తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 30 :** ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ శివారు నుండి అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్నామని రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ తెలిపారు.దేవుని గుట్టా తండా గ్రామ పంచాయతీ శివారు నుండి ఎర్ర మట్టి లోడ్ తో టీఎస్ 12 యు ఈ 1989, నెంబర్ గల అశోక్ లీలాండ్ టిప్పర్, టీ ఎస్ 12 యు డి 3782 నెంబర్ గల టిప్పర్లు రాగా పట్టుకొని ఎల్లారెడ్డిపేట తహసీల్దార్




కార్యాలయానికి తరలిస్తుండగా సురేందర్ అనే వ్యక్తి మా రెవెన్యూ ఉద్యోగులతో ర్యాష్ బిహేవ్ చేసి అధికారుల కన్ను గప్పి గొల్లపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి టిప్పర్ల తో ఊడాయించారని ఆర్ఐ శ్రవణ్ తెలిపారు.ఈ విషయంలో ఎల్లారెడ్డిపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ఘటనపై వివరణ కోసం ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సుజాత కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు.



# అంజన్న ఆదాయం రూ. 1 కోటి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 30 :**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం ఈఓ శ్రీకాంత రావు ఉప కమిషనర్ ఆధ్వర్యంలో లలిత సేవా సమితి వాళ్ళు 12 హుండీలను లెక్కించారు. ఈ లెక్కింపులో 24 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.1,00,95,392.00 అలాగే విదేశీ నోట్లు 44 వచ్చాయని, హుండీ లలో వచ్చిన మిశ్రమ బంగారన్ని, వెండి వస్తువులను బ్యాగులో వేసి సిలు వేసి మళ్ళీ హుండీ లోనే భద్రపరిచారు.ఈ హుండీ లెక్కింపు పర్యవేక్షణదికారిగా యం. రాజమొగిలి, ప్రధాన అర్చకులు రామకృష్ణ, స్థానాచార్య కపిందర్ స్వామి, ఆలయ పర్యవేక్షలు డి.సునీల్ కుమార్, యన్.చంద్రశేఖర్, జి.హరిహరనాథ్, ఆలయ సిబ్బంది, ఏఎస్ఐ శ్రీనివాస్, హోంగార్డులు, సెక్యూరిటీ సిబ్బంది, మహిళ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# ఘనంగా భారత మహారాణి అహల్యబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు



**-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 30 :** కరీంనగర్ బిజెపి ఈస్ట్, సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో భారత మహారాణి అహల్య బాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి,పలువురిని ఈ సందర్భంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమాలకు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అహల్య బాయి కి ఘన నివాళులు అర్పించి,మాట్లాడారు.అహల్య బాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు.అహల్య బాయి తన 30 సంవత్సరాల పాలనలో,70 సంవత్సరాల జీవితంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు 108 శివలింగాలను ఏర్పాటు చేసిందన్నారు.అంతేకాకుండా కాశీ నుండి కన్యాకుమారి వరకు 157 ఆలయాలను పునరుద్ధరించి, విగ్రహ పునః ప్రతిష్ట చేశారని తెలిపారు.అలాగే విదేశీయులు ధ్వంసం చేసిన ఆలయాలను ఆమె తిరిగి నిర్మించారని, అనేక సత్రాలను ఏర్పాటు చేసిన మహనీయులు ఆమె అన్నారు.దానధర్మముల తో వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఖర్చు చేస్తూ ఆనాటి ప్రజల ఆదరణ పొంది, మన్నలనలను,పూజలను అందుకున్న ఏకైక మహారాణి అహల్య బాయి హోల్కర్ అని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమం లోఈస్ట్ జోన్ కన్వీనర్ అవుదుర్తి శ్రీనివాస్ సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయికృష్ణ అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్‌జె కుమార్ శ్యామల వెంకటరమణ ఎర్రోజు రఘు శ్రీరాములు సురేష్ సందీప్ నరేందర్ పోరెడ్డి శ్రీధర్ మునీందర్ నరేందర్ సాయి శివ సాయి రవీందర్ పాల్ సింగ్ తేజస్విని అరుణ తదితరులు పాల్గొన్నారు